

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

గురువారం,11 సెప్టెంబర్ 2025

8 పేజీలు

### ఓర్వకల్లు రాక్ గార్డెన్‌ను మరింత
# అభివృద్ధి చేస్తాం

**శ్రీశైలం, అహోబిలం, బెలూం గుహలు, యాగంటి తదితర ప్రదేశాలను కలుపుతూ టూరిజం సర్క్యూట్ ఏర్పాటు చేస్తామని హామీ - పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్**



**పెరవలి,మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లా ఓర్వకల్లులో సహజ సిద్ధంగా ఏర్పడ్డ ప్రఖ్యాత రాక్ గార్డెన్ అద్భుత ప్రకృతి సౌందర్యానికి ఆలవాలంగా నిలుస్తోందని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువారి సహాయార్థం మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఏర్పాటైన మానిటరింగ్ కోసం విజయవాడ కంట్రోల్ రూమ్‌కు వెళ్లాలన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు అనంతపురం నుండి విజయవాడ వస్తూ మార్గమధ్యలో కర్నూలు చేరుకున్నమంత్రి దుర్గేష్‌ఫ్లైట్‌కు సమయంఉండటంతో సమీపంలోని ఓర్వకల్లు రాక్ గార్డెన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ఈసందర్భంగా రాక్‌గార్డెన్‌ను కలియ తిరిగారు. హరిత రిసార్ట్స్‌ను,హరిత రెస్టారెంట్‌ను పరిశీలించారు. అక్కడి అధికారులతో,సిబ్బందితో వివరాలు ఆరాతీశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూఏపీలో ప్రధానంగా కర్నూలు పరిసర ప్రాంతాల్లో ముఖ్యమైన పర్యాటక ప్రదేశాల్లో రాక్ గార్డెన్ ఒకటని అన్నారు. ఇక్కడ సహస సిద్ధమైన కొండల మధ్య ఉన్న రాతివనం, చెరువు,లక్షల ఏళ్లక్రితం ఏర్పడ్డ వివిధఆకృతులతో కూడినరాళ్లు పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్నాయన్నారు. ఓర్వకల్లులో హరిత రిసార్ట్స్ అద్భుతంగా ఉన్నాయని ప్రశంసించారు. ఇక్కడి సహజ సిద్ధ నిర్మాణాలు, కట్టడాలు రాష్ట్ర గొప్పతనాన్ని చాటి చెబుతున్నాయన్నారు. ఓర్వకల్ ఎయిర్ పోర్టుతో స్థానిక పర్యాటకప్రదేశాలకు అనుసంధానం పెరిగిందన్నారు. ప్రపంచ పర్యాటకులు సైతం ఓర్వకల్లు రాక్ గార్డెన్ సందర్శించేలా అభివృద్ధి చేస్తామని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు. కర్నూలు, నంద్యాలజిల్లాలోని శ్రీశైలం, అహోబిలం, బెలూం గుహలు, యాగంటి తదితర ప్రదేశాలను కలుపుతూ టూరిజం సర్క్యూట్ ఏర్పాటు చేస్తామన్నారు. స్థానికంగా బాహుబలి, డాకు మహారాజ్ తదితర సినిమా షూటింగ్‌లు జరిగాయని, రాబోయే రోజుల్లో రాక్‌గార్డెన్‌లో

- తరువాయి 2లో..

### ప్రజల సంక్షేమమే లక్ష్యంగా
# కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది

**- స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**



**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారుసత్యానందరావు వ్యాఖ్యానించారు. రావులపాలెంశెట్టిబలిజ రామాలయం వద్ద ప్రభుత్వంనూతనంగా రేషన్‌లబ్ధిదారులకు అందిస్తున్న స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పలువురికి స్మార్ట్ కార్డులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 1.46 కోట్ల లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటికీ కార్డుల పంపిణీ పూర్తి చేస్తామని, ఒక్క కొత్తపేట నియోజకవర్గంలోనే 92,151 మందికి ఈ స్మార్ట్ కార్డులు అందిస్తున్నట్లు తెలిపారు. ఇందులో రావులపాలెం మండలంలో 26,739మందికి, ఆత్రేయపురం మండలంలో 21,306మందికి, కొత్తపేటమండలంలో 23,888 మందికి, ఆలమూరు మండలంలో 20,056 మందికి ఈ స్మార్ట్ కార్డులు అందనున్నాయన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సారధ్యంలో కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమానికి పాటుపడుతుందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ దేశంలోఎక్కడాలేనివిధంగా అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రజలకు అందుతున్నాయన్నారు. ఇప్పుడు పంపిణీ చేసే ఏటీఎం కార్డు సైజులో ఉన్న కొత్త రేషన్ కార్డుల్లో క్యూఆర్ కోడ్ ఉండటం వల్ల మరింత భద్రత లభిస్తుందన్నారు. కుటుంబ సభ్యుల వివరాలు ఈకార్డులో ఉంటాయన్నారు. ప్రజలకు పంపిణీ చేస్తున్న స్మార్ట్ కార్డుల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చిహ్నం తప్పమరే ఇతరరాజకీయ నాయకుల ఫోటోలు లేవని వ్యాఖ్యానించారు. ఇదేగత ప్రభుత్వం లో అయితే ప్రతి దాని మీద వారి పార్టీ రంగులు పులిమి, చివరికి ప్రజల ఆస్తి అయిన టైటిల్ డీడ్లు మీద సైతం జగన్ బొమ్మలు వేసుకున్న దుస్థితి ఉండేదన్నారు. గతమూడు నెలలుగా 65 సంవత్సరాల పైబడిన వృద్ధులు, వికలాంగులకు ప్రతినెల ఐదు రోజులు ముందుగా వారి ఇంటి వద్దకే రేషన్ సరుకులు సరఫరా జరుగుతుందన్నారు. డెబిట్ లేదా క్రెడిట్ కార్డుల మాదిరిగానే ఇప్పుడు అందిస్తున్న ఈ స్మార్ట్ కార్డులను సైతం పర్సులో పెట్టుకుని ఎక్కడికైనా తీసుకుని వెళ్లవచ్చని, రాష్ట్రంలో ఎక్కడ ఉన్నా ఈ కార్డుతో రేషన్ సరుకులు

- తరువాయి 2లో..

### అర్హత గల ఆక్వా చెరువులన్నిటిని ఆక్వా జోన్ పరిధి కిందకు
# తీసుకురావాలి

**- జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** జిల్లాలోని అర్హత గల ఆక్వా చెరువులన్నిటిని ఆక్వా జోన్ పరిధి కిందకు తీసుకువచ్చేందుకు అధికారులు అవసరమైన చర్యలుచేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. మత్స్యశాఖ అధికారులతో జిల్లాలోని ఆక్వా చెరువులు అనుమతులకు అనుసరిస్తున్న విధానం, జిల్లాలోని ఆక్వా జోన్ పరిధిలో ఉన్న చెరువులు వివరాలు వంటి అంశాలపై సమావేశం నిర్వహించారు.

- తరువాయి 2లో..

### జిల్లా కలెక్టర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన
## సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్



**రామచంద్రపురం/ ద్రాక్షారామం,మేజర్‌న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ రావిరాలకు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్ మహేష్ కుమార్ తన పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సమేతంగా బుధవారం సాయంత్రం ద్రాక్షారామ శ్రీ మాణిక్యంబ సమేత భీమేశ్వర స్వామివారిని దర్శనం చేసుకున్నారు. ఆలయ సహ కమిషనర్ మరియు కార్య నిర్వహణ అధికారిణి అల్లు వెంకట దుర్గ భవాని ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి వేద పండితుల ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

- తరువాయి 2లో..

### వైసీపీకి రైతుల గురించి మాట్లాడే అర్హత లేదు

**- కాకినాడ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఉనికి కోసం ఫేక్ పార్టీ విన్యాసాలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్న వైసీపీకి రైతుల గురించి మాట్లాడే అర్హత ఉందా? అని కాకినాడ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ప్రశ్నించారు. పంట కాలువల్లో పూడికతీయని,పొలంలో అడుగుపెట్టని వైసీపీ నాయకులు నేడు

- తరువాయి 2లో..

# "సహకార సంఘాల అభివృద్ధిలో పర్సన్ ఇన్‌ఛార్జ్ చైర్మన్,CEO పాత్ర కీలకం"

- ఎం వెంకటరమణ



రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : అంతర్జాతీయ సహకార సంవత్సరం–2025 సందర్భంగా తూర్పుగోదావరి జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల పర్సన్ ఇన్ ఛార్జ్ చైర్మన్‌లకు పాలకవర్గ విధులు, బాధ్యతలపై ఒక రోజు శిక్షణా కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం ఆర్యపురం అర్బన్ బ్యాంక్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి ఎం. వెంకట రమణ పాల్గొని మాట్లాడుతూ, సహకార సంఘాలు సభ్యుల సహకారంతో నడిచే స్వయంప్రతిపత్తి సంస్థలని, సంఘాల అభివృద్ధిలో పర్సన్ ఇన్ ఛార్జ్ కమిటీ చైర్మన్, సభ్యులు మరియు ముఖ్య కార్యనిర్వహణ అధికారులు కీలకపాత్ర వహిస్తున్నారని పేర్కొన్నారు. సంఘాల సమర్థ వృద్ధి కోసం పాలకవర్గంలోని ప్రతి ఒక్కరూ తమ తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ విజయవాడ సహకార శిక్షణ కేంద్ర వైస్ ప్రిన్సిపాల్ ఆదిమూలం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, సంఘ కార్యకలాపాల పర్యవేక్షణ మరియు సరైన పాలనకు పర్సన్ ఇన్ ఛార్జ్ చైర్మన్ మార్గనిర్దేశం చేయడం ముఖ్య బాధ్యత అని అన్నారు. వార్షిక సాధారణ సభ నిర్వహణ, బడ్జెట్ ఆమోదం, ఆడిట్ నివేదికలకు ఆమోదం ఇవ్వడం వంటి అంశాలు పాలకవర్గం తప్పనిసరిగా చేయవలసిన విధులు అని వివరించారు. డివిజనల్ కోఆపరేటివ్ అధికారి మొద్దేద్దుల కనకదుర్గారెడ్డి మాట్లాడుతూ, సభ్యుల సంక్షేమానికి సంబంధించిన నిర్ణయాలు తీసుకోవడం, సంఘ నిధుల వినియోగంపై పర్యవేక్షణ జరపడం పర్సన్ ఇన్ ఛార్జ్ చైర్మన్ ముఖ్య బాధ్యత అని అన్నారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మరియు ప్రభుత్వ నిబంధనల ప్రకారం మాత్రమే కమిటీ నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. సంఘం యొక్క రోజువారీ పరిపాలనలో కమిటీ సభ్యులు చురుకుగా పాల్గొనాలని, జజులు కమిటీ తీసుకున్న నిర్ణయాలను అమలు చేయడంతో పాటు సభ్యుల రికార్డులు, ఖాతాలు మరియు ప్రామాణిక పత్రాలను సమర్థంగా నిర్వహించవలసిన అవసరం ఉందని వివరించారు. సంఘ ఆస్తులు, లావాదేవీల పర్యవేక్షణలో జజులు కూడా పాలకవర్గ సభ్యులతో పాటు బాధ్యత వహించాలన్నారు. సహకార రంగ అభివృద్ధి కోసం కమిటీ సభ్యులు మరియు జజులు పరస్పర సమన్వయంతో, ఒకరిని మరొకరు అర్థం చేసుకుంటూ పని చేస్తే సంఘాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ఇది దోహదం చేస్తుందని ఆయన అన్నారు. జిల్లాలోని అన్ని సహకార సంఘాలు వన్‌స్టాప్ షాపులుగా మారి సభ్యులకు డిజిటల్ సేవలు అందిస్తున్నాయన్నారు. కంప్యూటరైజేషన్ కారణంగా సంఘాల్లో పారదర్శకత పెరిగిందని, ఆడిట్ ప్రక్రియ సులభతరమైందని వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డివిజనల్ కోఆపరేటివ్ అధికారి మొద్దేద్దుల కనకదుర్గారెడ్డి, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు AGM శ్రీనివాస్, సహకార సంఘాల పర్సన్ ఇన్ ఛార్జ్ చైర్మన్‌లు, సభ్యులు, CEOలు పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

# మహిళ మృతి దురదృష్టకరం

- ఎమ్మెల్యే మిరియాల శిరీషభాస్కర్
- పార్థీవ దేహాన్ని సందర్శించి రూ.10,000 ఆర్థిక సాయం




రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండలంలోని లాగరాయి గ్రామానికి చెందిన కొంతం జగత్ జనని(30) జ్వరంతో బాధపడుతూ కాకినాడ జిజి హెచ్ లో వైద్య సేవల పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందడం జరిగింది. సమాచారం తెలుసుకున్న నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయ భాస్కర్, ఆమె భర్త నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ భాస్కర్ లు లాగరాయి వెళ్లి జగత్ జనని పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. తక్షణ సహాయంగా మట్టి ఖర్చు నిమిత్తం రూ 10,000 ఆర్థిక సహాయం అందించారు.

వారి కుమారుడు సూర్య దీక్షిత్(5)ను చూసి చలించిపోయి, పదవ తరగతి వరకూ మంచి చదువు చదివించి, అతని బాగోగులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామని ఎమ్మెల్యే శిరీష భాస్కర్ అన్నారు. అనంతరంఆరోగ్య శాఖ సిబ్బంది, సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఇప్పటికే లాగరాయి కేంద్ర, లబ్బర్తి లలో జ్వరాలు, కీళ్ళ నొప్పులతో భాధపడడం వల్ల మెడికల్ క్యాంప్ లు ఏర్పాటు చేసి వైద్యం అందించడం జరిగిందని, రక్త పరీక్ష నమోనాలు సేకరించి పరీక్షలకు పంపడం జరిగిందని, రెండు రోజుల్లో వైద్య నిపుణుల బృందం కూడా ఈ గ్రామాల్లో పరిస్థితిని పూర్తిగా సమీక్షించడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. పంచాయతీ సిబ్బంది కాలువల్లో మురుగు లేకుండా చూడడం, ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేయించడం, బ్లీచింగ్, దోమల నివారణ మందులు స్ప్రేయింగ్ వైద్య సిబ్బందితో కో ఆర్డినేషన్ చేసుకుని చెయ్యాలని చూసించారు. పరిశుభ్రంగా ఉండే విధంగా గ్రామస్తులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలన్నారు.ఆరోగ్యకర సమాజమే కూటమి లక్ష్యమని అందుకు అనుగుణంగా అందరూ పనిచెయ్యాలన్నారు.

## నేడే పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ శిక్షణా కార్యక్రమం

- తడుపరి మండల సర్వసభ్య సమావేశం
- పెరవలి ఎంపీడీవో కేయూఆర్ పద్మజ



పెరవలి, మేజర్ న్యూస్ : నేడు అనగా సెప్టెంబర్ 11వ తేదీ గురువారం పెరవలి మండల పరిషత్ సమావేశ మందిరంలో పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ (పిఏఐ) వర్క్ షాప్ నిర్వహిస్తున్నామని పెరవలి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కేయూఆర్ పద్మజ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పెరవలి మండలానికి సంబంధించిన వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు,మండల స్థాయి అధికారులు అందరూ హాజరవ్వాల్సిందిగా ఆమె కోరారు. ఈ శిక్షణ కార్యక్రమం అనంతరం పెరవలి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరుగుతోందని ఈ సమావేశానికి కూడా అందరూ హాజరు కావలసిందిగా ఎంపీడీవో పద్మజ కోరారు.

# వైసీపీకి రైతుల గురించి మాట్లాడే అర్హత లేదు

మొదటిపేజీ తరువాయి

రైతుల సంక్షేమం గురించి డ్రామాలు చేయడం విచిత్రమని ఆయన అన్నారు.రాష్ట్ర రైతుల కోసం కూటమి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తోందని, గతంలో కంటే అధికంగా రైతులు ఎరువులు వినియోగిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 80,503 మెట్రిక్ టన్నులఎరువులనిల్వలు అందుబాటు లో ఉన్నాయని, త్వరలోనే 30 వేల మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి వస్తుందని చెప్పారు. రైతులకు 45 కేజీల యూరియా బస్తాకేవలంరూ.250కే అందుతోం దని, దీనిపై కేంద్రం రూ.1,900 సబ్సిడీ ఇస్తోందని వివరించారు.ఉత్పత్తి కంటే వినియోగం అధికమైనప్పుడు వినియోగదారులకు కావలసిన సరఫరా చేయడంలో ప్రభుత్వం వేగంగా స్పందిస్తోందని అన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద తొలి విడతలోనే రూ.3,200 కోట్లు రైతులకు అందించామని, రూ.13,500 కోట్లతో ధాన్యం కొనుగోలు చేసి 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు.

"రైతులకు కావలసిన అన్ని రకాల ఎరువులు, యూరియా సరఫరా చేయడానికి ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటోంది. కానీ డ్రామా పార్టీ మాత్రం రోడ్ల మీదికి వచ్చి కొత్త డ్రామాలు ఆడుతోంది. రైతుల బాధలు తెలిసే అవగాహన లేని వైసీపీ నాయకులు, పొలాల్లో అడుగుపెట్టినప్పుడు బురద అంటుతుందని కార్పెట్ వేసుకునే కార్పొరేట్ రాజకీయాలు మాత్రమే చేస్తారు" అని జ్యోతుల నవీన్ కుమార్ విమర్శించారు. ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదని, రాబోయే ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా కోసం వైసీపీ చేస్తున్న విన్యాసాలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు అన్నారు.

# ఓర్వకల్లు రాక్ గార్డెన్‌ను మరింత అభివృద్ధి చేస్తాం

మొదటిపేజీ తరువాయి

మరిన్ని షూటింగ్‌లు జరుగుతాయని పేర్కొన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు చొరవతో,కేంద్రసహకారంతో ఓర్వకల్లులో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకానుందని తద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని మంత్రి దుర్గేష్ ఈ సందర్భంగా వెల్లడించారు.అనంతరం నేపాల్‌లో చిక్కుకున్న ఏపీ వాసులను రక్షించేందుకు ఇప్పటికే ఏపీ ప్రభుత్వంచర్యలు ప్రారంభించింద న్నారు. నేపాల్‌లో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో తెలుగువారికి అండగా నిలవాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచించినట్లు తెలిపారు.తెలుగు ప్రజల భద్రత తమకు ముఖ్యమన్న మంత్రి దుర్గేష్ తెలుగు ప్రజలను వీలైనంత త్వరగా సురక్షితంగా ఏపీకి తీసుకురావడానికి అవసరమైన రక్షణ,సహాయ కార్యకలాపాలను మంత్రిలోకేష్‌తో కలిసి సమన్వయం చేస్తానుఅనిఈ సందర్భంగా వెల్లడించారు.

# ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది

మొదటిపేజీ తరువాయి

పొందవచ్చని తెలిపారు. అత్యవసర సమయాల్లో అధికారిక ఐడీ కార్డులలాగా కూడాఈకార్డులుఉపయోగపడతాయని తెలియజేశా రు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సివిఎపీ ప్రత్యేక అధికారి బి.వి.రమణ, కె.వి.సత్యనారాయణ రెడ్డి, గుత్తుల రాంబాబు, కొప్పిశెట్టి ప్రసాద్, కేతా శ్రీను, జక్కంపూడివెంకటస్వామి,నందం సత్యనారాయణ, కొవ్వూరి కృష్ణారెడ్డి, పెచ్చేటిచిన్నారావు, చిన్నం శ్రీనివాసరెడ్డి, జక్కంపూడి బాలాజీ, కోట సోమేష్, కొవ్వూరి అచ్చిరెడ్డి మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హత గల ఆక్వా చెరువులన్నిటిని ఆక్వా జోన్ పరిధి కిందకు తీసుకురావాలి

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ జిల్లాలోఅర్హత ఉన్న ఆక్వా చెరువుల న్నిటిని ఆక్వా జోన్ పరిధి కిందకి తీసుకురావాలన్నారు. జిల్లాలో సుమారు 23 వేల ఎకరాలు ఆక్వా చెరువులు విస్తరించి ఉండగా ఇప్పటివరకు 16 వేల ఎకరాలలోని చేరువులను ఆక్వా జోన్ పరిధి కిందకు తీసుకురావడం జరిగిందన్నారు. మిగిలిన వాటిని కూడా ఆక్వా జోన్ పరిధికిందికి తీసుకువచ్చేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఆక్వా జోన్ పరిధి కిందకు రైతులను తీసుకురావడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ రాయితీలు సదుపాయం ఆక్వా రైతులు పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. గతంలో ఆక్వా జోన్ పరిధిలో ఉన్న సర్వే నెంబర్లు ఎల్పిఎం కింద మారిపోవడంతో రైతులకు ఆక్వా అనుమతులు మంజూరు చేయడంలో ఇబ్బందులు తలెత్తుతు న్నాయన్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు సర్వే, రెవిన్యూ, మత్స్య శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి క్షేత్రస్థాయి పరిశీలన చేసి సంబంధిత వివరాలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన యాప్‌లో నమోదు చేయాలని జిల్లాకలెక్టర్ అధికారులకుస్పష్టం చేశారు.సమావేశంలో జిల్లా మత్స్యశాఖ అధికారి వి.కృష్ణారావు, మత్స్యశాఖ ఏడీలు లావణ్య, కరుణాకర్, డివోలు నూకరాజు, అనురాధ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్

మొదటిపేజీ తరువాయి

ద్రాక్షారామం విచ్చేసిన జిల్లా కలెక్టర్‌కు సత్యం ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి పట్టు వస్త్రాలు అందజేసి ఆశీర్వదించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాను అన్ని రంగాల్లో ప్రగతి పథంలో నడిపిస్తున్నారంటూ ప్రశంసించారు.

రామచంద్రపురం ఆర్డీఓ డి.అఖిల, రెవెన్యూ అధికారులు, ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ చింతపల్లి వీరభద్రరావు, తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు పెంకె సాంబశివరావు తదితరులు కూడా కలెక్టర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# ఎస్.డి.సి. కార్యాలయం ముట్టడికి ఆదివాసులు సిద్ధం కావాలి



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** రంపచోడవరంలో ఎస్.డి.సి. కార్యాలయం ముట్టడికి ఆదివాసులు సిద్ధం కావాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను పిలుపునిచ్చారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనేతరుల కబ్జాలో ఉన్న భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని భూమిలేని ఆదివాసులకు పంచాలని ఆయన డిమాండ్ చేసారు. బుధవారం ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో అడ్డతీగల మండలం గొండోలు పంచాయతీ పరిధిలోని సరంపేట గ్రామంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడుతూ గొండోలు పంచాయతీ పరిధిలో వందల ఎకరాల భూములు నాన్ ట్రైబల్ కబ్జాలో ఉన్నాయని, వాటన్నిటిని ప్రభుత్వం స్వాధీన పరుచుకొని భూమి లేని నిరుపేద ఆదివాసులకు పంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో పూర్వం నుంచి నివసిస్తున్న ఆదివాసులు చాలామందికి వ్యవసాయం చేసుకోవడానికి ఎకరం భూమి లేదని, కానీ బయట ప్రాంతం నుంచి వలస వచ్చిన నాన్ ట్రైబల్స్ లకు వందలాది ఎకరాలు ఎక్కడినుంచి వచ్చాయని ఆయన ప్రశ్నించారు. ఆదివాసులు తాతల కాలం నుంచి సంపాదించిన వందలాది ఎకరాలను వలస నాన్ ట్రైబల్స్ కబ్జా చేసారని, దీని కారణంగా చాలామంది ఆదివాసీలు నిరుపేదలుగా మారారని, కనీసం వ్యవసాయం చేసుకోవడానికి ఎకరం భూమి లేదని ఆయన ఆవేదన వ్యక్తంచేసారు. గొండోలు పంచాయతీ పరిధిలోని నాన్ ట్రైబల్ కబ్జా భూములను ప్రభుత్వం సర్వే చేసి భూమిలేని నిరుపేద ఆదివాసులకు పంచకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా రంపచోడవరం నియోజకవర్గం పరిధిలో వేలాది ఎకరాల భూములు వలస నాన్ ట్రైబల్స్ కబ్జాలో ఉన్నాయని, వాటన్నిటిని ప్రభుత్వం పట్టించుకోకుండా పోలవరం పునరావాసం కోసం మళ్లీ చాలామంది నాన్ ట్రైబల్స్ దగ్గర కోట్లాది రూపాయలు పెట్టి భూములు కొంటున్నారని ఆయన ఆరోపించారు. అసలు ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టం అమల్లో ఉన్నప్పటికీ 1970 తర్వాత నాన్ ట్రైబల్స్‌కు పట్టాలు ఎక్కడి నుంచి వచ్చాయని ఆయన ప్రశ్నించారు. అధికారులు కమీషన్లకు కక్కుర్తి పడి ఆదివాసి భూములను ప్రభుత్వ భూములను తప్పుడు మార్గంలో నాన్ ట్రైబల్స్ పేరుతో పట్టాలు చేశారని ఆయన ఆరోపించారు. నాన్ ట్రైబల్స్ కబ్జాలో ఉన్న భూములను ఏజెన్సీలో భూమిలేని నిరుపేద ఆదివాసులకు పంచాలని, అదేవిధంగా పోలవరం ప్రాజెక్టు కింద నిర్వాసితులుగా మారుతున్న ఆదివాసీ గ్రామాలకు కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి కొనకుండా ఏజెన్సీ లో నాన్ ట్రైబల్స్ కబ్జాలో ఉన్న భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని వారికి కేటాయించాలని, దీనివలన ప్రభుత్వ ధనం వృధా కాకుండా ఉంటుందన్నారు. అదేవిధంగా ఏజెన్సీలో అక్రమ కట్టడాలపై నిర్లక్ష్యం వహిస్తు, అన్ని ఆధారాలతో ఎల్‌టిఆర్ కేసులు నమోదు చేసినప్పటికీ రంపచోడవరం ఎస్‌డిసి కార్యాలయంలో ఉద్దేశ పూర్వకంగానే ఎల్‌టిఆర్ కేసులు పెండింగ్‌లో ఉంటున్నాయని ఆయన విమర్శించారు. అధికారుల నిర్లక్ష్యం నిరసిస్తూ ఎస్‌డిసి కార్యాలయాన్ని ముట్టడినున్నట్లు ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు తీగల బాబురావు, డివిజన్ కోఆర్డినేటర్ పీతా ప్రసాద్, నాయకులు కారు బాబురావు, సింగోజి సత్తిబాబు, కురసాల అప్పలకొండ, సాగిని వీరమ్మ, కొసరమని రాజు, వీరభద్రం, సావిత్రి, రాంబాబు, లింగబాబు, సీతారత్నం, గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దళితుల మీద దాడి చేస్తే సహించం.. గవ్వల వెంకటేష్‌కు అండగా ఉంటాం

**– గొల్లపల్లి శివ బాబు**



**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం, గౌరీదేవి పేట గ్రామం గ్రామంలో నివసిస్తున్న దళితుడు గవ్వల వెంకటేష్ ను బుధవారం మాలల సంక్షేమ సంఘం నాయకులు శివబాబు పరామర్శించి, తన వంతు సహాయంగా 25కేజీల బియ్యం, కూరగాయలు, నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అగ్ర కుల అహంకారంతో వెంకటేష్‌పై భౌతిక దాడి చేసి దుర్భాషలాడి, హత్యయత్నం చేసిన నిందితుడు జంగాల సాయిబాబు అనే వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, చట్టపరమైనటువంటి చర్యలు తీసుకోవాలని, ఇప్పటికే పోలీసు వారు విచారణ జరిపినప్పటికీ, అట్రాసిటీ చట్టం నిర్వీర్యం కాకుండా పారదర్శకంగా విచారణ జరిపి, బాధిత కుటుంబానికి తగు న్యాయం జరిగేలా చేయాలని, సామాజికంగా అవమానపడి కుల వివక్షతకు గురైన బాధితుడిని ప్రభుత్వం ఆదుకోవాలని చింతూరు డివిజన్ మాలల సంక్షేమ సంఘం నాయకులు గొల్లపల్లి శివ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళితులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని, భవిష్యత్తులో ఇటువంటి దాడులు జరిగితే సహించబోమని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోలి సురేష్, గోలి నరసింహారావు, గోలి సాగర్, బాధితుని కుటుంబ సభ్యులు గవ్వల జోగారావు, గవ్వల మరియమ్మ, గవ్వల సావిత్రి, గవ్వల శిరీష, గవ్వల త్రివేణి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సౌత్ వెస్ట్ టెక్వాండో ఛాంపియన్‌షిప్ -2025లో సత్తా చాటిన అబ్దుల్ రజాక్



జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ, కాకినాడ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో 3వ సంవత్సరం కెమికల్ ఇంజినీరింగ్ చదువుతున్న షేక్ అమాన్ అబ్దుల్ రజాక్ క్రీడారంగంలో విశేష ప్రతిభ కనబరిచారు. చెన్నైలో ఆగస్టు 30న జరిగిన సౌత్ వెస్ట్ టెక్వాండో ఛాంపియన్‌షిప్–2025లో పాల్గొని, పురుషుల 85 కేజీ విభాగంలో అద్భుతమైన ప్రదర్శన కనబరిచి రెండు విభాగాల్లో స్వర్ణ పతకాలు సాధించారు. స్పారింగ్‌లో గోల్డ్ మెడల్, టుల్స్‌లో గోల్డ్ మెడల్ సాధించారు.

ఈ సందర్భంలో జేఎన్‌టీయూకే కాకినాడ ఉపకులపతి ప్రొఫెసర్ సి.ఎస్.ఆర్.కె ప్రసాద్ విద్యార్థిని అభినందిస్తూ, “మన విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా, క్రీడారంగంలో కూడా ప్రతిభ చూపడం విశ్వవిద్యాలయానికి గర్వకారణం” అని పేర్కొన్నారు. షేక్ అమాన్ అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ, “ఈ విజయానికి కారణం నా కోచ్ కాకి శ్రీనివాసరావు మార్గదర్శకత్వం మరియు యూనివర్శిటీ అందించిన సహకారం” అని తెలిపారు. భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించడం తన లక్ష్యమని చెప్పారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ స్టూడెంట్ అఫైర్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎ. కృష్ణమోహన్ విద్యార్థిని అభినందించారు.

# నైపుణ్యాలు, ఉద్యోగ అవకాశాలపై అవగాహన సదస్సు



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** విద్యార్థులు నైపుణ్యాలు ఎలా పెంపొందించుకోవాలి, అలాగే ఉద్యోగ అవకాశాలపై రంపచోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు అంబుజా ఫౌండేషన్ వారిచే నైపుణ్యాలను ఎలా పెంపొందించుకోవాలి, ఉద్యోగ అవకాశాలు ప్రస్తుత సమాజంలో ఎలా ఉన్నాయి అనే అంశాలపై కళాశాల కెరియర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబుజా ఫౌండేషన్ ప్రతినిధి తులసి రామ్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె వసుధ, కన్వీనర్ రవికుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

తాత్కాలిక గెస్ట్ లెక్చరర్లకు ఆహ్వానం

రంపచోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బోటనీ, జువాలజి సబ్జెక్ట్స్‌కు గెస్ట్ లెక్చరర్స్‌ను తాత్కాలిక ప్రాతిపదికన ఈ విద్యా సంవత్సరం 2025–26 నకు అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని రంపచోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వసుధ పేర్కొన్నారు. జువాలజీ, బోటనీ సబ్జెక్టులో పోస్ట్ గ్రాడ్యుయేషన్ కలిగి, మినిమం 55 శాతం మార్క్స్‌తో ఉత్తీర్ణత కలిగి, టీచింగ్ అనుభవం కలిగిన వారు వారి దరఖాస్తుకు సర్టిఫికెట్స్ జతపరచి రంపచోడవరం డిగ్రీ కళాశాలలో సెప్టెంబర్ 15వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు రాత పరీక్ష నిర్వహిస్తామని, ఎక్కువ మార్కులు వచ్చిన వారికి ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేస్తామన్నారు. నెట్/సెట్/ పీహెచ్డీ కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని, అదేవిధంగా ఈనెల 17,18 తేదీలలో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ వసుధ తెలిపారు.

## జగన్మోహిని కేశవస్వామి అన్నదాన పథకానికి విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ర్యాలీ జగన్మోహిని కేశవస్వామి నిత్య అన్నదాన పథకానికి బుధవారం నెల్లూరుకు చెందిన నందనవనం వేంకట సుబ్బారావు, వసుమతి దంపతులు రూ.10,116లు విరాళంగా అందించారు. దాతలకు ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేయించి, శ్రీ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించారు. ఈవో భాగవతుల వెంకటరమమూర్తి, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.


## అమలాపురం పురపాలక సంఘం

ఆర్.ఒ.సి. నెం: 758/2020-ఇ1 తేది. 09.09.2025

ఇ-ప్రొక్యూర్‌మెంటు షార్టు టెండరు నోటీసు

అమలాపురం పురపాలక సంఘ పరిధిలో సాధారణ నిధులతో పద్నాలుగు (14) పనులకు రూ.60.78 లక్షలతో ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా షార్టు టెండరు పిలువబడినది.

టెండరు షెడ్యూల్ డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది :

09.09.2025 సాయంత్రం 07.00ల నుండి

ముగింపు తేదీ : 24.09.2025 ఉదయం 11.00ల వరకు.

మిగిలిన వివరములు www:tender.apeprocurement.gov.in వెబ్‌సైట్ నందు చూడగలరు.

సం// వి.నిర్మల్ కుమార్,
కమీషనరు,
అమలాపురం పురపాలక సంఘం

# స్మార్ట్ రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోండి

– చౌక డిపోలను కాపాడుకోండి
– టిడిపి మండల అధ్యక్షుడు జమాల్ ఖాన్



**చింతూరు, మేజర్ న్యూస్ :** రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సరికొత్తగా పంపించబడిన స్మార్ట్ రేషన్ కార్డులను తహసిల్దార్ సయ్యద్ హుస్సేన్, చింతూరు సర్పంచ్ కారం కన్నారావు ఆధ్వర్యంలో బుధవారం చింతూరు సచివాలయంలో అందించడం జరిగింది. ఈ సందర్భంగా చింతూరు మండల టిడిపి అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్ మాట్లాడుతూ రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా నివారించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. చింతూరు డిపోకు 1146 స్మార్ట్ కార్డులు రావడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో రేషన్ వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులు ప్రవేశ పెట్టిందనీ అన్నారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ రేషన్ బియ్యం దుర్వినియోగాన్ని అరికట్టే లక్ష్యంతో ప్రభుత్వం సాంకేతికతను వినియోగించి స్మార్ట్ కార్డులు రూపొందించినట్లు తెలిపారు. ప్రతి కార్డులో క్యూఆర్ కోడ్ ఉంటుందని, కార్డు ద్వారా రేషన్ తీసుకున్న వెంటనే రాష్ట్ర, జిల్లా స్థాయిలో అధికారులకు సమాచారం అందేలా వ్యవస్థను ప్రభుత్వం తయారు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ఇంటింటికి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందన్నారు. ఇలా ఆధునిక సాంకేతికతను ఉపయోగించి రేషన్ పంపిణీలో పారదర్శకత, సమర్థత పెంచడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ ఆమల, వైస్ ఎంపీపీ చిన్ని, మాజీ మండల అధ్యక్షులు ఎండి జహంగీర్, మాజీ మండలాధ్యక్షుడు ఇల్లా చిన్నరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యుడు పి.సాల్మన్ రాజు, మహిళ నాయకురాలు మంగవేణి, తెలుగుదేశం నాయకులు, ఆసిఫ్, రామారావు, ఓ నరసింహారావు, సురేష్ చౌదరి, కూటమి నాయకులు బంగారు లక్ష్మణ్, చిట్టి బాబు తమ్మినేడి రామారావు మడివి రాజు, కాంగ్రెస్ నాయకులు అహమ్మద్ అలీ, ఎండి హబీబ్, సిపిఎం నాయకులు పల్లపు వెంకట్, విఆర్ఓ రామచంద్రరావు, కార్యదర్శి జగన్ తదితరులు పాల్గొన్నారు.

# జెసిఐ కాకినాడ పోర్ట్ ఆధ్వర్యంలో పలుచోటల ట్రైనింగ్ కార్యక్రమాలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జెసిఐ వారోత్సవాల్లో భాగంగా రెండవ రోజు ట్రైనింగ్ డే ని పురస్కరించుకొని జెసిఐ కాకినాడ పోర్ట్ ఆధ్వర్యంలో పలుచోటల ట్రైనింగ్ కార్యక్రమాలు మరియు వర్క్ షాప్‌లు నిర్వహించడం జరిగింది అని జె.సి.ఐ. కాకినాడ పోర్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ తన్మయి రామచంద్ర వెల్లడించారు. అందులో భాగంగా ట్రైనింగ్ విభాగంలో ఆడవాళ్ళకి నెలసరి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పట్ల అవగాహన కల్పించటం, హీరో షోరూం స్టాఫ్‌కి హాస్పిటాలిటీ టాపిక్ మీద, ఫిట్నెస్ అండ్ వెల్నెస్ గురించి, ఎంప్లాయిస్‌కి సేల్స్ టెక్నిక్స్ ఇలా పలురకాల టాపిక్స్ మీద 5 చోట్ల ట్రైనింగ్ కార్యక్రమాలు నిర్వహించినట్లు వెల్లడించారు. వర్క్ షాప్‌లో ఉచిత కుట్టు శిక్షణ 1 మంత్ ముందు స్టార్ట్ చేశాం.. ఇది ఆరు నెలల పాటు కొనసాగుతుంది, డిజిటల్ మార్కెటింగ్ కోర్సెస్ రెండు బ్యాచ్‌లు 45 రోజులపాటు రెండు చోట్ల కూడా వర్క్ షాప్స్ కండక్ట్ చేయడం జరిగింది అని చెప్పారు. ఈ ట్రైనింగ్ కార్యక్రమంలో ట్రైనర్స్ డా.తన్మయి, సతీష్, ఆండాళ్, మోహన్ లు పాల్గొని శిక్షణ అందజేశారు. ఈ కార్యక్రమంలో జెసిఐ కాకినాడ పోర్ట్ సభ్యులు, సంస్థలు సిబ్బంది మరియు మహిళలు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయ దినోత్సవం రోజున జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డునందుకున్న బోడిపాలెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై.జయావతి అలాగే రెడ్డప్ప వారి పేట నుండి బదిలీ పై వెళ్లిన బి.శ్రీనివాస్ ను కొత్తపేట గ్రామ సర్పంచ్ బూసి జయలక్ష్మి భాస్కర రావు,ఉప సర్పంచ్ విళ్ల వీర మారుతీ,మండల టి.డి.పి నాయకులు కంఠంశెట్టి శ్రీనివాస్ లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జయలక్ష్మి మాట్లాడుతూ ఇటువంటి ఉపాధ్యాయుల కృషి వలన ప్రభుత్వ పాఠశాలలు మనుగడసాగించగలుగుతున్నాయని, తల్లిదండ్రుల అభిమానం చూరగొన్న వీరిద్దరు సన్మానానికి నిజంగా అర్హులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ సునీల్ కుమార్,మండల విద్యా శాఖాధికారులు ఎమ్.హరి ప్రసాద్, కె.లీలావతి, పాఠశాల ఉపాధ్యాయులు టి.విజయకృష్ణ, ఎ.మణికుమార్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 'నవజీవన్', 'హైపర్' సేవలను సద్వినియోగం చేసుకోవాలి




**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఉత్పత్తిదారులు కొనుగోలుదారుల మధ్య ఒప్పందాలు కుదర్చడం కోసం కృషి చేస్తున్న నవజీవన్,హైపర్ సంస్థల సేవలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రాజెక్ట్ హార్టికల్చర్ ఆఫీసర్ దేవానందం పిలుపునిచ్చారు. బుధవారం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ఆర్క ఈకో రిసార్ట్‌లో నవజీవన్ ఆర్గనైజేషన్ హైపర్ ద్వారా 'హెచ్.హెచ్.ఎ.ఐ : బిఎస్ ప్రాజెక్టు' ఆధ్వర్యంలో బయ్యర్స్ సెల్లర్స్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పీహెచ్ఓ దేవదానం, హైపర్ ఇంటర్నేషనల్ ఏపీ హెడ్ శ్యామ్ కుమార్ కట్ట (బెన్నీ), నవజీవన్ ఆర్గనైజేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె సహదేవయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవజీవన్, హైపర్ సంస్థలు రైతు సాధికారతకు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఓ దేవదానం మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలతో రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని, అలాగే ఇటువంటి వాటికి ప్రభుత్వ సహాయ సహకారాలు ఎప్పటికి ఉంటాయని వివరించారు. అనంతరం ఐదు మండలాల నుంచి వచ్చిన బోర్డు ఆఫ్ డైరెక్టర్లతో ఆయన మండలాల్లో ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా లభ్యమయ్యే అవకాశాలను రైతులు అందిపుచ్చుకోవాలన్నారు. మౌలిక వసతులు శిక్షణ మార్కెటింగ్ అవకాశాలపై చర్చించారు. కృషి విజ్ఞాన్ కేంద్రం సైంటిస్ట్ వీరాంజనేయులు మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు మంచి ధర పలికినప్పుడే రైతులు అభివృద్ధి చెందుతారన్నారు. హెచ్‌డిఎఫ్‌సి, యూనియన్ బ్యాంక్ మేనేజర్లు మురళీమోహన్, బుజ్జిబాబు బ్యాంకుల నుంచి రైతులకు వచ్చే రుణాల గురించి వివరించారు. గ్రూపులుగా రైతులు కలిసి ఉంటే బ్యాంకు నుంచి రుణాలు పనిముట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి 5 మండలాల నుండి 132 మంది రైతులు, వివిధ ప్రాంతాల నుండి 15 మంది బయ్యర్లు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఎం కిషోర్, ఏపీవో సత్యనారాయణ, ఏవో లక్ష్మణరావు సిడిపిఓ ఉమా, హైపర్ సిబ్బంది రవికాంత్, డాక్టర్లు సునీత, గణేష్, దర్శిత, శ్రావణి, నవజీవన్ సిబ్బంది రవి, వీరాంజనేయులు, నాగేశ్వరరావు, బాబూరావు, సిఎఫ్‌లు పాల్గొన్నారు.

## ఎరువుల నిల్వలపై రైతులకు అవగాహన సదస్సులు



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** రావులపాలెం మండలంలో యూరియా ఎరువుల నిల్వలపై వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం రావులపాలెం పంచాయతీ కార్యాల వద్ద రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మండల ప్రత్యేక అధికారి, అలమూరు ఎడిఇ సిహెచ్.కె.వి.చౌదరి మాట్లాడుతూ మండల పరిధిలో 4570 ఎకరాలలో వరి సాగు చేస్తున్నారన్నారు. అందుకు 698 మెట్రిక్ టన్నుల యూరియా కావాల్సి ఉండగా ఇప్పటికే 668 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందన్నారు. ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ అందిస్తుందని రైతులెవరూ లేనిపోని అపోహలకు గురికావద్దన్నారు. అలాగే అవసరానికి నుంచి ఎరువులు కొనుగోలు చేసి నిల్వ ఉంచుకోవలసిన అవసరం కూడా లేదన్నారు. ఎవరికి ఎప్పుడు కావల్సినా ఎరువులు సిద్ధంగా ఉన్నాయని మండల పరిధిలో 16 రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తున్నామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, మండల వ్యవసాయ శాఖ అధికారిణి ఎస్.లావణ్య, డిప్యూటీ తాసిల్దార్ ఎన్.శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి ఎల్.దుర్గాప్రసాద్, సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్ కొత్తపల్లి సత్య కళ్యాణి, రైతులు పాల్గొన్నారు.

# గౌరీదేవిపేట గ్రామ పంచాయతి పరిధిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**ఎటపాక, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెప్పట్టిన స్మార్ట్ కార్డుల పంపిణి కార్యక్రమాన్ని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ఆదేశాల మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గౌరీదేవి పేట గ్రామపంచాయతీ పరిధిలో బుధవారం పంపిణి చేయడం జరిగింది. ఈ పంపిణి కార్యక్రమంలో ఎటపాక మండల ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి అప్పలస్వామి, గ్రామ కమిటీ జనరల్ సెక్రెటరీ గొల్లపల్లి వీర వెంకట కిరణ్ కుమార్, గ్రామ సెక్రెటరీ మల్ల పద్మారావు, బూతు కన్వీనర్ మేడిపల్లి రఘు, విద్యా కమిటీ చైర్మన్ గద్దం నాగరాజు, మరియు గ్రామ రెవెన్యూ ఆఫీసర్ కన్నమ్మ, సచివాలయ కార్యదర్శి శ్రీలక్ష్మి, వెల్ఫేర్ అసిస్టెంట్ పద్మ ప్రియ మరియు సచివాలయం సిబ్బంది, తెలుగుదేశం కార్యకర్తలు కొత్తపల్లి రాజశేఖర్, ములకలపల్లి బాబురావు, తెలుగుదేశం కార్య కర్తలు, శ్రేణులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంక్యుబేషన్ టవర్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ షన్మోహన్



**కాకినాడ, మేజర్ న్యూస్ :** బుధవారం కాకినాడ రూరల్ మండలం సర్పవరం ఐటీ సెజ్‌లో నిర్మించి నిరుపయోగంగా వదిలేసిన ఇంక్యుబేషన్ టవర్‌ను కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి పరిశీలించారు. దీనిని వినియోగంలోనికి తీసుకువచ్చి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఏ విధంగా ప్రోత్సహించాలి, నిరుద్యోగ యువతకు ఏ విధంగా ఉపాధి అవకాశాలు కల్పించాలి అనే అంశంపై ఏపీఐఐసీ జనరల్ మేనేజర్ రమణారెడ్డి, ఇతర అధికారులు తదితరులతో చర్చించారు. దీనిని అతి త్వరలో వినియోగంలోనికి తీసుకువచ్చి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అందించడంతోపాటు నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు.

# ప్రజావసరాలపై దృష్టిపెట్టి పరిష్కారానికి చొరవ చూపాలి



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** క్షేత్రస్థాయిలో ప్రజా అవసరాలపై సభ్యులు లేవనెత్తిన అంశాలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కారానికి చొరవ చూపాలని జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అధికారులను కోరారు. బుధవారం కాకినాడ జెడ్పీ సమావేశ మందిరంలో తూర్పు గోదావరి జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘ సమావేశాలు జడ్పి చైర్మన్ వేణుగోపాలరావు, ఆయా సంఘాల చైర్మన్‌ల అధ్యక్షతన జరిగాయి. ఈ స్థాయి సంఘాల సమావేశానికి శాసనమండలి సభ్యులు సోము వీర్రాజు, కుడుపూడి సూర్యనారాయణ హాజరయ్యారు. ఈ సమావేశాల్లో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలో అమలౌతున్న ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పురోగతని ఆయా అంశాల స్థాయి సంఘాలు సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను మరింత పటిష్టంగా అమలుచేసేందుకు అధికారులకు సూచనలు చేసాయి.

తొలుత రామచంద్రపురం మండలం జెడ్పీటీసీ సభ్యులు ఎం.వెంకటేశ్వరరావు గత ఆగస్టు నెలలో అకాల మరణానికి చింతిస్తూ సభ అంతా నిమిషం పాటు మౌనం పాటించింది. అనంతరం అక్షరాంధ్ర కార్యక్రమానికి సంబంధించి జడ్పీ చైర్మన్ వేణుగోపాలరావు ..జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, జిల్లా వయోజన విద్య శాఖ డీడీ పోశయ్యలతో కలిసి గౌరవ సభ్యులందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ వేణుగోపాలరావు చేతులు మీదుగా అక్షరాంధ్ర వయోజన విద్య పుస్తకాలను ఆవిష్కరించారు.

ఏడవ స్థాయి సంఘం చర్చలో భాగంగా ఇరిగేషన్ కాలువలు చేపట్టిన పనులు పూడిక తీత, కొత్తగా ప్రతిపాదించిన అంశాలు, ప్రస్తుతం వివిధ దశల్లో ఉన్న ఇరిగేషన్ పనుల పురోగతిపై ఇరిగేషన్ అధికారులు గౌరవ సభ్యులకు వివరించారు. ప్రస్తుత ఖరీఫ్, రానున్న రబీ సీజనులకు కాలువలు ద్వారా నీరు సక్రమంగా పంట పొలాలకు అందేలా చూడడంతోపాటు అకాల వర్షాల వల్ల పంట పొలాలు ముంపుకు గురి కాకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని గౌరవ సభ్యులు అధికారులను కోరారు. నాలుగవ స్థాయి సంఘం విద్యా వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించి సీజనల్ వ్యాధుల కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అర్బన్ రూరల్ హెల్త్ మిషన్ కింద అవసరమైన చోట పీహెచ్సీ, యూపీహెచ్సీ అందుబాటులోకి తీసుకురావాలని, ప్రజల రద్దీని దృష్టిలో ఉంచుకొని అవసరమైన వైద్య అధికారులు పారామెడికల్ సిబ్బందిని నియమించాలని వివిధ మండలాల సభ్యులు అధికారులను కోరారు. ఈ అంశానికి సంబంధించి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు ప్రతి వారం శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని సక్రమంగా అమలు చేస్తున్నామని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు అధికారులు వివరించారు.

మూడవ స్థాయి సంఘం వ్యవసాయ శాఖకు సంబంధించి రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని శాసనమండలి సభ్యులు సోము వీర్రాజు అధికారులకు సూచించారు. మోతాదుకు మించి యూరియా వినియోగించడం వలన అనేక రోగాల బారిన ప్రజలు పడుతున్నారని ఈ అంశంపై రైతులకు అధికారులు అవగాహన కల్పించాలని ఆయన కోరారు. అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు అవసరమైనంత యూరియా అందుబాటులో ఉండేలా చూడాలని మరో శాసనమండలి సభ్యులు కుడుపూడి సూర్యనారాయణ కోరారు. రెండవ స్థాయి సంఘం గ్రామీణ అభివృద్ధికి సంబంధించి జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన పనుల పురోగతిని చర్చించారు. సీసీ రోడ్లు, డ్రైన్లు, ఉపాధి పని దినాలు, ఏజెన్సీ ప్రాంతాల్లో రోడ్డు ఇరుపక్కల ఉన్న తుప్పలు తొలగించడం, పశువుల షెడ్ల నిర్మాణం వంటి అంశాలపై సభ్యులు అధికారులతో చర్చించారు. 5వ స్థాయి సంఘం చైర్మన్ రంగాల పద్మావతి అధ్యక్షతన జరిగింది. అంగన్వాడి కేంద్రాల ద్వారా నాణ్యమైన పౌష్టికాహారం గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందించాలన్నారు. పౌష్టికాహారం సక్రమంగా అందించడం ద్వారా రక్తహీనత సమస్యకు గురు కాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ఆర్థిక, ప్రణాళిక అంశంపై చర్చలో గ్రామాలలో సక్రమమైన తాగునీరు, పారిశుద్ధ్య కార్యక్రమాలు సక్రమంగా చేపట్టాలన్నారు. సంక్షేమ శాఖల చర్చలో వివిధ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు సక్రమమైన వసతులు కల్పించాలని కోరారు. స్థాయి సంఘాలు చర్చించి సూచించిన అంశాలన్నిటిపై ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని అధికారులు సత్వర చర్యలు చేపట్టి, రానున్న సర్వసభ్య సమావేశంలో పూర్తి స్థాయి సన్నద్ధతతో సభలో వాటిని వివరించాలని జెడ్పీ చైర్మన్ వేణుగోపాలరావు కోరారు.సమావేశంలో జెడ్పీ సీఈవో వి.వి.వి.ఎస్.లక్ష్మణరావు, డిప్యూటీ సిఈఓ రామ్ గోపాల్, జడ్పిటిసి సభ్యులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పేకాట శిబిరంపై పోలీసులు దాడి

### – ఆరుగురు అరెస్ట్, రూ.4,200 స్వాధీనం

**ఆత్రేయపురం మేజర్ న్యూస్** మండల కేంద్రం ఆత్రేయపురం గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో ఎస్ఐ ఎస్.రాము వారి సిబ్బందితో పేకాట శిబిరంపై దాడి చేసి 6 గురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.4,200 నగదు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో ఎవరైనా సరే పేకాట, కోడిపందాలు వంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# జనసేన పార్టీ కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉంటుంది



### – డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు)

**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ప్రతీ క్రియాశీలక సభ్యుడికి జనసేన పార్టీ అధ్యక్షులు మరియు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ అండగా ఉంటారని కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) అన్నారు. పెద్దాపురం మండలం, చదలాడ గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన జనసేన క్రియాశీలక కార్యకర్త మణికంఠ కుటుంబానికి జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ పంపించిన రూ.5లక్షల ఇన్సూరెన్స్ చెక్‌ను ఆ గ్రామ క్రియాశీలక వలంటీర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా డిసిసిబి ఛైర్మన్ తుమ్మల బాబు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబానికి మనోధైర్యం నింపడానికి జనసేన పార్టీ సభ్యత్వం కలిగిన వ్యక్తికి రూ.5 లక్షలు చెక్ అందజేయడం ఎంతో గర్వకారణంగా ఉందని, అలాగే జనసేన పార్టీలో కష్టపడిన ప్రతీ నాయకుడికి పార్టీ ఖచ్చితంగా గుర్తింపు ఇస్తుందని, అలాగే గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామని గ్రామాలలో కమిటీలు నిర్వహించి, గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపించడానికి నిరంతరం కృషి చేస్తున్న వ్యక్తి ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ అని బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉభయ గోదావరి జిల్లాల ఎలక్షన్ కోకన్వీనర్ కొప్పిరెడ్డి నాగబాబు, వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్‌ఛైర్మన్ మాదిరెడ్డి చంద్రశేఖర్, పిఎసిఎస్ డైరెక్టర్ గోపు వల్లయ్య, అడ్డూరి భాస్కరరావు, జనసేన క్రియా వలంటీర్ వెన్నా వెంకటేష్, అత్తిలి నాగబాబు, దాసు శివబాబు, నరాలశెట్టి బాబ్జీరావు, జట్ల విజయ్‌బాబు, జట్ట రాంబాబు, పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** గ్రామాల్లో మనం ఉండే పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యకరసమాజం సాధించుకోవచ్చని డివిఎల్‌పిఓ టి.రాజే శ్వర రావు, ఎంపిడిఓ బి.కె.ఎస్.ఎస్. వెంకట రామన్‌లు అన్నారు. బుధవారం వసంతవాడ గ్రామంలో పర్యటించి గ్రామ ప్రజలకు తడి–పొడి చెత్తను వేరు చేయడం,సక్రమంగా నిర్వహించుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. ఇంటి స్థాయిలోనే చెత్త వర్గీకరణ చేయడం వలన గ్రామం శుభ్రంగా ఆరోగ్యంగా మారుతుందని, పరిశుభ్రతలో ప్రతి ఒక్కరి బాధ్యత అవసరమని వివరించారు. అలాగే గ్రామ అభివృద్ధిలో ప్రజల పాత్ర ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ స్వామిత్వ భావనతో ముందుకు వస్తేనే శాశ్వత పరిశుభ్రత సాధ్యమవుతుందని తెలిపారు. గ్రామస్తులలో అవగాహన పెంచి పరిశుభ్రతపై చైతన్యం కలిగించారు. అదే విధంగా వసంతవాడ గ్రామములో జరుగుచున్న స్వమిత్వ సర్వేను పరిశీలించి సచివాలయ సిబ్బందికి సూచనలు చేసారు. ఈ కార్యక్రమములో సర్పంచ్ గాదిరాజు రామకృష్ణం రాజు, పంచాయితీ కార్యదర్శి ఎ.హరికృష్ణా రెడ్డి, సచివాలయ సిబ్బంది ఉన్నారు.


# మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### – సిఐటియు డిమాండ్




**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు నాయకులు డి.క్రాంతికుమార్, సిరపురపు శ్రీనివాస్‌లు డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల విస్తృత సమావేశం బుధవారం యాసలపు సూర్యారావు భవనంలో వగ్రే గిరిబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సంర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాల్టీ విస్తరణ పెరిగింది కాని దానికనుగుణంగా మున్సిపల్ వర్కర్ల సంఖ్యను పెంచకుండా కార్మికులపై పనిభారం పెంచుతున్నారని అన్నారు. రాష్ట్రంలో స్వచ్ఛ సర్వేక్షణ్ పేరుతో ఇంటింటికి చెత్త సేకరణ చేయాలని చెబుతున్న ప్రభుత్వానికి మున్సిపల్ కార్మికులు ఎంత మంది ఉండాలో తెలియదా అని వారు ప్రశ్నించారు. పురపాలక సంఘంలో 29 వార్డులలో 42 చ.కి.మీ. విస్తీర్ణం ఉన్న ఊరిలో 60వేల మంది జనాభాకు 50 మంది మాత్రమే కాంట్రాక్ట్ కార్మికులు ఉన్నారని, కనీసం వార్డుకు ఇద్దరు కూడా లేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. మున్సిపల్ కమీషనర్ మున్సిపల్ వర్కర్లతో సమావేశం నిర్వహించి, వారి సాధక బాధలను వినాలని కోరారు. 1వ తేది దాటి పదిరోజులు అవుతున్నా, ఇప్పటికి వేతనం వేయలేదని, తక్షణం వేతనాలు వేయాలని, అలాగే మహిళలకు ఇస్తున్న పుష్‌కార్ట్‌ల పనిలో మరొకరిని అదనంగా కేటాయించాలని వారు కోరారు. ఈ సమావేశంలో సంఘ నాయకులు శివకోటి అప్పారావు, రమణ, రాజేష్, సింహాచలం, కృష్ణ, భవాని, శకుంతల, శేషారావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# హౌసింగ్ ఇన్‌చార్జి ఇఇగా ఎల్.శ్రీనివాస్



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం హౌసింగ్ ఇన్‌చార్జి ఇఇగా ఎల్.శ్రీనివాస్ బుధవారం పెద్దాపురం హౌసింగ్ కార్యాలయం నందు బాధ్యతలు స్వీకరించారు. ఈయన పిఠాపురం హౌసింగ్ ఇఇగా విధులు నిర్వహిస్తూ పెద్దాపురం ఇఇ (ఇన్‌చార్జి)గా రావడం జరిగింది.

నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఇఇ శ్రీనివాస్‌ను డిఇ సువర్ణరాజు, ఏఇలు ఒగ్గు శ్రీనివాస్, అత్తిలి ప్రసాద్, రవిశంకర్, వర్క్ ఇన్‌స్పెక్టర్‌లు శ్రీరాములు, లక్ష్మణ్‌తో పాటు సిబ్బంది గంగాధర్, సత్య, ప్రసాద్‌లు మర్యాదపూర్వకంగా కలుసుకుని అభినందించినవారిలో ఉన్నారు.

# మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వద్దు గవర్నమెంట్ కాలేజీలే ముద్దు



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** మెడికల్ కాలేజీలలో పి పి పి మోడల్ – ప్రజలపై జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా పోరాటం జరుగుతోంది. ఈ సందర్భంగా జగ్గంపేట నియోజకవర్గం ఇన్చార్జ్ జుత్తుక నాగేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ మెడికల్ కాలేజీలను పి పి (పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్‌షిప్) మోడల్‌లో అప్పగించాలన్న ప్రభుత్వ నిర్ణయం పేదలు, దళితులు, బహుజనులు మరియు వెనుకబడిన వర్గాల వారికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఇది సరైనటువంటి ఎన్డీఏ ప్రభుత్వం విధానం కాదు. ఇది ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల వారు డాక్టర్ అయ్యే అవకాశం లేకుండా రాజ్యాంగాన్ని రిజర్వేషన్లను తుంగలో తొక్కే విధానమే అని ఇదే కొనసాగితే రాబోయే రోజుల్లో ఎన్డీఏ ప్రభుత్వానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఈ సందర్భంగా హెచ్చరిస్తూ ఈ ప్రైవేటీకరణను ఆపకపోతే రాష్ట్రస్థాయిలో బహుజనులందరూ ఏకతాటిపై ఉద్యమం చేపడతామని ఈ సందర్భంగా తెలియజేశారు ఎన్డీఏ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైనది కాదు అని ఈ సందర్భంగా జగ్గంపేట నియోజకవర్గం బహుజన్ సమాజ్ పార్టీ ఇన్చార్జ్ జుత్తుక నాగేశ్వరరావు తెలియజేశారు అలాగే మండల అధ్యక్షుడు నీలపల్లి అప్పారావు మాట్లాడుతూ విద్య వ్యాపారం అవుతుంది %-% దేశ సేవ కోసం కాకుండా లాభాల కోసం వైద్య విద్య నడుస్తుంది. అధిక ఫీజులు, పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య విద్య అందని ద్రాక్షగా మారుతుందని సామాజిక అన్యాయం అనగారి పోయే పరిస్థితి ఏర్పడుతుందని అలాగే %ాజ, ాు, దీజ%, మైనార్టీలకు లభించే రిజర్వేషన్లు, సమాన అవకాశాలు నీరుగారతాయి. ఖరీదైన వైద్యం పిపిపి కాలేజీలకు అనుబంధ ఆసుపత్రులు ఆరోగ్యాన్ని హక్కుగా కాకుండా విలాస వస్తువుగా చూస్తాయి. నాణ్యత కోల్పోతుంది లాభాల కోసం శిక్షణ, సదుపాయాలను నిర్లక్ష్యం చేస్తారు. అంబేద్కర్ కలలపై ముప్పు. సమాన విద్యా అవకాశాలు, సామాజిక న్యాయం దెబ్బతింటాయని నీలపల్లి అప్పారావు అన్నారు. పి పి పి మోడల్‌ను వెంటనే రద్దు చేయాలి. ప్రభుత్వం నేరుగా మెడికల్ కాలేజీల నిర్వహణ బాధ్యత తీసుకోవాలి. పేద మరియు వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ఉచిత వైద్య విద్య హామీ ఇవ్వాలి. ప్రతి పౌరుడికి అందుబాటు వైద్యం హక్కుగా కల్పించాలి. అని అన్నారు అలాగే గండేపల్లి మండల అధ్యక్షులు సత్తిబాబు మాట్లాడుతూ ఇది ప్రభుత్వానికి హెచ్చరిక వైద్య విద్య, ఆరోగ్యం ప్రజల హక్కులు. వాటిని వేలం వేయడం మేము అనుమతించము. ప్రభుత్వం పి పి పి మోడల్‌ను వెనక్కి తీసుకోకపోతే బహుజన్ సమాజ్ పార్టీ తీవ్రంగా ఉద్యమం చేపడతామని స్పష్టం చేశారు. ఇది ఒక సాధారణ విధాన సమస్య కాదు – ఇది సమానత్వం, సామాజిక న్యాయం, మన పిల్లల భవిష్యత్తు కోసం జరగబోయే యుద్ధం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మోర్త తాతారావు, ముదుపుగంటి చినబాబు, పండు, శ్రీను, కోటి, నాగు, సీనియర్ నాయకులు వేణు గోపాల్, రాజేష్, జయ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా అన్నదాన కార్యక్రమాలు -డిసిసిబి చైర్మన్







**సామర్లకోట, మేజర్ న్యూస్ :** గణపతి నవరాత్రి మహోత్సవాలు ముగింపు పురస్కరించుకుని సామర్లకోట పట్టణంలో గల పలు ఆలయాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. సామర్లకోట మెహర్ కాంప్లెక్స్ వద్ద శ్రీ లక్ష్మి గణపతి ఆలయం వద్ద నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు), ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప తనయుడు నిమ్మకాయల రంగనాగ్ లు ప్రారంభించారు. దీనికి ముందు వారు ఆలయంలో విఘ్నేశ్వరుని దర్శించుకున్నారు. అలాగే హుస్సేన్ పురం గ్రామంలో జరిగిన అన్నదానం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే తనయులు రంగనాగ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.

ఈ అన్నదాన కార్యక్రమాల్లో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి వారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు టీడీపీ నాయకులు అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, బలుసు వాసు, కంటే జగదీశ్ మెహన్, గోల్తి సత్యనారాయణ, చల్లా బుజ్జి, జెనసేన పట్టణ అధ్యక్షులు సరోజ వాసు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రైతుల పట్ల ప్రేమతో కాదు

**– దోపిడీకి అడ్డుకట్ట పడిందన్న బాధతోనే రైతుపోరు**

**– వైసీపీ నేతలకు యూరియా కనిపించడం లేదా**

**కొత్తపేట, మేజర్ న్యూస్ :** రైతులు పట్ల ప్రేమ కాదని దోపిడీకి అడ్డుకట్ట పడిందన్న బాధతోనే వైసీపీ నేతలు రైతు పోరు అని మండల తెదేపా నాయకులు అన్నారు. నియోజకవర్గంలో యూరియా అందుబాటులో ఉందని ఎక్కడెక్కడ ఎంత ఉందో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వివరాలతో పత్రికా ముఖంగానే అందించారన్నారు. స్వయంగా ఆయనే యూరియా గోడౌనులు తనిఖీ చేసి,రైతులతో మాట్లాడారని తెలియజేసారు. వైసీపీ నేతలకు,మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి నియోజకవర్గంలో యూరియా కనబడకపోవడం మద్యం మాత్రమే కనపడుతుంది హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇసుక, మట్టి, మద్యంతోటే ఆయన పాలన అంతా నడిచింది కాబట్టె కలలో కూడా ఆయనకి అవే కనపడుతుంటాయని ఎద్దేవాచేశారు.

200 రూపాయలు ఉండాల్సిన యూరియా బస్తా 400 నుంచి 600 మధ్యలో కొనాల్సి వస్తుందని అంటున్న వైసిపి అసత్య ప్రచారంలో దిట్టని వారు మరోసారి నిరూపించుకున్నారని అన్నారు. యూరియా బస్తా ప్రభుత్వం నిర్ణయించిన ధరకే రైతులు కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వానికి రైతులు నుండి వస్తున్న ఆదరణ చూసి వైసీపీ నేతలు తట్టుకోలేకపో తున్నారని అన్నారు. వైసీపీ ర్యాలీకి ప్రజాస్వామ్యబద్ధంగా పోలీసులు సహకరించారని,గతంలో జగన్ ప్రభుత్వం అడుగడుగునా ఆంక్షలు విధించి,గృహనిర్బంధాలతో టిడిపి నాయకులను వేధించిన సంగతి ప్రజలందరికీ గుర్తుందన్నారు. అలాగే



మద్యం అక్రమ అమ్మకాలకు సంబంధించి నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయాంలో అక్రమ మద్యం ఏరులై పారిందని, అప్పటి పాలకుల ఆధ్వర్యంలో లిక్కర్ సిండికేట్ నాసిరకం మద్యం అమ్మకాలతో ప్రజల ఆరోగ్యాలతో ఆటలాడుకుందని మండిపడ్డారు. సిట్ దర్యాప్తులో గతంలో ఇక్కడ జరిగిన అవినీతి,అక్రమాలపై విచారణ చేయాలని జిల్లా టిడిపి అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి,మండల టీడీపీ అధ్యక్షుడు గనిశెట్టి వీరేష్, ప్రధాన కార్యదర్శి కదలి భీమేశ్వర రావు, నియోజకవర్గం ఎస్సీ సెల్ పల్లి ఏసు కోరారు.

## మాజీ చైర్మన్ బుల్లి రెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



అనపర్తి, మేజర్ న్యూస్ : పెడపర్తి గ్రామ శివాలయ మాజీ చైర్మన్ మేడపాటి బుల్లి రెడ్డి కుటుంబాన్ని బుధవారం అనపర్తి మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్య నారాయణ రెడ్డి పరామర్శించారు. బుల్లి రెడ్డి అత్తయ్య నల్లమిల్లి సీతారత్నం (65) కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. సీతారత్నంకు బుల్లి రెడ్డి భార్య భాగ్యలక్ష్మి ఏకైక కుమార్తె మాత్రమే కలరు. సీతారత్నం భర్త కరోనా విపత్కర పరిస్థితులలో కాలం చేశారు. సీతారత్నంకు ఈ మధ్య అనారోగ్యంగా ఉండడంతో స్థానిక హాస్పిటల్లో వైద్యం ప్రారంభించి, మెరుగైన వైద్యం నిమిత్తం రాజమండ్రి ప్రైవేట్ హాస్పిటల్లో కొద్దిరోజుల నుండి వైద్యం అందించారు. ఆమెకు మెరుగైన వైద్యం అందించినప్పటికీ ఫలితం లేకపోయింది. ఈ సందర్భంగా బుల్లి రెడ్డి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పరామర్శించి ధైర్యం చెప్పారు. మాజీ ఎమ్మెల్యే వెంటా వైసిపి నాయకులు నల్లమిల్లి కాంతమ్మ తదితరులు ఉన్నారు.

## సారాయి మరియు బెల్ట్ షాపులపై విస్తృత దాడులు

**– పిఠాపురం ప్రొహిబిషన్ & ఎక్సైజ్ అధికారి జి.వి లక్ష్మి**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం ప్రొహిబిషన్ & ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో... సారాయి తయారీ, అమ్మకం మరియు అనధికార మద్యం షాపులపై విస్తృత దాడులు నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సిఐ జీవీ లక్ష్మి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. దాడులలో భాగంగా... తమ అధికారులు మరియు సిబ్బందితో కలిసి విస్తృత దాడులు నిర్వహించి... గొల్లప్రోలు మండలం ఏకే మల్లవరం గ్రామానికి చెందిన సిద్దా విజయబాబు అనే వ్యక్తి అనధికారికంగా మద్యాన్ని విక్రయిస్తున్నట్లు గుర్తించి, అదుపులోకి తీసుకుని అతని వద్దనుండి 8 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. సర్కిల్ పరిధిలో ఎవరైనా సారా తయారీ అమ్మకం మరియు అనధికార మద్యం విక్రయాలు చేపట్టినట్లయితే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సారా నిర్మూలన కొరకు అవగాహన సదస్సులు నిర్వహించే కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు.

## 13న రాష్ట్ర కబడ్డీ జట్టుల ఎంపిక



**సామర్లకోట,మేజర్‌న్యూస్ :** రాష్ట్రస్థాయి పోటీలకు కాకినాడ జిల్లా కబడ్డీ జట్లు జూనియర్ బాలురు, జూని యర్ బాలికల జట్ల ఎంపిక ఈనెల 13వ తేదీ శనివారం మధ్యాహ్నం 1 గంటకు నుండి కాకి నాడలో పి ఆర్ గవర్నమెంట్ కళాశాల గ్రౌండ్‌లో జరుగుతు న్నట్టుక. కబడ్డీ అసోసి యేషన్ కాకినాడ జిల్లా కార్యదర్శి కొండపల్లి శ్రీనివాసరావు తెలిపారు బుధవారం ఆయన ఒక ప్రకటనలో తెలుపుతూ రాష్ట్ర స్థాయి టీమ్ ఎంపికకు హాజరయ్యే క్రీడాకారులు 2006 డిసెంబర్ 31 తర్వాత పుట్టిన వారై ఉండాలన్నారు. బాలురు 75 కేజీలు, బాలికలు 65 కేజీలు లోపు బరువు ఉండాలన్నారు. ఈ ఎంపికలు మ్యాట్ పై నిర్వహిస్తున్నందున క్రీడాకారులు మ్యాట్ షూ తెచ్చుకుని హాజరు కావాలాన్నారు. తప్పనిసరిగా ఆధార్ కార్డుతో పాటు 10వ తరగతి మార్క్ లిస్ట్ వెంట తీసుకు రావాలన్నారు. ఎంపికైన జట్లు ఈనెల 22 నుండి 25వ తేదీ వరకు ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడి నందు జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో కాకినాడ జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. పూర్తి వివరాలకు 80085 66930 9491191101, 9492166997 నంబర్లలో సంప్రదించాలని ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు.

# రైతు సేవా కేంద్రాలలో టోకెన్ పద్ధతిలో యూరియా సరఫరా

– ప్రైవేట్ దుకాణాల వద్ద రైతు ఈకేవైసీ తప్పనిసరి
– పిఠాపురం సబ్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు పి.స్వాతి



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** రైతు సేవా కేంద్రాలు, సహకార సంఘాలలో టోకెన్ పద్ధతిలో యూరియా సరఫరా చేయబడుతుందని, కానీ ప్రైవేట్ ఎరువుల దుకాణాల వద్ద రైతు ఈ కేవైసీ చేసిన తర్వాత మాత్రమే ఇవ్వబడుతుందని, కనుక క్యూలైన్లలో క్రమ పద్ధతిలో ఉండి వేలిముద్ర వేసి ఎరువులు తీసుకోవాల్సిందిగా కోరుతున్నామని వ్యవసాయ సహాయ సంచాలకులు పి. స్వాతి అన్నారు. వ్యవసాయ శాఖ జెడి ఎన్. విజయ్ కుమార్ తో కలిసి స్థానిక గ్రోమోర్ కేంద్రంలో... ఎరువులు పంపిణీ చేపట్టారు. ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఖరీఫ్ 2025 సీజను గాను పిఠాపురం మండలంలో యూరియా ఎరువు 1733టన్నులు అవసరం కాగా...1481టన్నులు యూరియాను రైతులకు సరఫరా చేయబడిందని, ఇంకను రావలసిన యూరియా 252టన్నులు వచ్చే నాలుగు రోజులలో సరఫరా చేయడం జరుగుతుందన్నారు. గొల్లప్రోలు మండలంలో 1695 టన్నులు అవసరం కాగా 1475 టన్నులు సరఫరా చేయబడిందని, ఇంకను రావలసిన 216 తొండల యూరియాను మరో నాలుగు రోజుల్లో సరఫరా చేస్తామన్నారు.యు.కొత్తపల్లి అవసరమైన 742 టన్నులు యూరియా సరఫరా చేయబడిందన్నారు. పిఠాపురం, గొల్లప్రోలు, యు.కొత్తపల్లి మండలలో వరి రైతులు రెండవ ధపా యూరియాను ఇప్పుడు వేసుకొని, మూడవ దఫా ఎరువులు ఇంకను వారం రోజులలో వేసుకొనవలెనని, ఈలోగా రైతులకు అవసరం అగు మూడవ దఫా యూరియా వారం రోజులలో సరఫరా చేయబడుతు ందన్నారు.ఉద్యాన పంటలకు(పామ్ ఆయిల్ )యూరియా బదులు నత్రజని, భాస్వరం, పోటాష్ వున్న 10:26:26, 14:35:14, 15:15:15, 17:17:17, 12:32:16 కాంప్లెక్స్ ఎరువులను మాత్రమే వాడుకోవాలని సూచించారు.

## రాయుడు హోటల్లో సర్వీస్ టాక్స్ జిల్లా ఇంటెలిజెన్స్ ఆకస్మిక తనిఖీలు

– మీడియాను అనుమతించని హోటల్ యాజమాన్యం
– పలు అనుమానాలకు దారితీస్తున్న అధికారుల తీరు



**జగ్గంపేట,మేజర్న్యూస్ :** కాకినాడ జిల్లా, గండేపల్లి మండలం, మల్లేపల్లి రాయుడు గారి హోటల్ (ఆంధ్రాస్ లార్జెస్ట్ రెస్టారెంట్)లో బుధవారం మధ్యాహ్నం 12:30 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు జిల్లా గూడ్స్ సర్వీస్ టాక్స్ ఇంటిలిజెన్స్ విభాగం డిప్యూటీ కమిషనర్ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు జరిగాయి. తనిఖీలు జరిగే సమయంలో మీడియాకు సమాచారం ఇవ్వలేదు. తనిఖీలు జరుగుతున్నంత సేపు మీడియాను హోటల్లోనికి యాజమాన్యం అనుమతించలేదు. అధికారులు స్వయంగా కస్టమర్స్ దగ్గర బిల్లులు తీసుకున్నట్లుగా తెలుస్తోంది. తనిఖీలు జరిగినంత సేపు మీడియాను లోపలకు అనుమతించకపోవడం వలన అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. తనిఖీలు పూర్తయిన తర్వాత అధికారులను మీడియా సమాచారం కోరగా అధికారులు కనీస స్పందన కూడా లేకుండా, మీడియా ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా జిల్లా అధికారిని కారులో వెళ్లిపోవడంతో ఈ అనుమానాలకు మరింత బలం చేకూర్చినట్లు అవుతుంది. హోటల్ పై ఎవరైనా ఫిర్యాదు చేశారా, హోటల్ నందు అవకతవకలు ఏమైనా జరుగుతు న్నాయా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

తనిఖీలు జరుగుతున్న విషయం తెలుసుకున్న మీడియా హోటల్ దగ్గరకు వెళితే హోటల్ యాజమాన్యంతో అధికారులు మీడియాకు ఎందుకు సమాచారం ఇచ్చారని అనడం అనేక అనుమానాలకు దారితీస్తుంది. సుమారు ఐదు కార్లలో అధికారులు వచ్చి హోటల్ పై తనిఖీలు చేయడం జరిగింది. ఒకరి తర్వాత ఒకరు గుట్టు చప్పుడు కాకుండా హోటల్ నుంచి కారులో వెళ్లిపోవడం గమనార్హం.

## జిజిహెచ్‌లో వైద్యం పొందుతూ మహిళ మృతి



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని లాగరాయి గ్రామానికి చెందిన కొంతం జగత్ జనని(30) కాకినాడ జిజిహెచ్‌లో వైద్యం పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందింది. జగత్ జననీకి రెండు నెలల క్రితం జ్వరం వచ్చి తగ్గి, మరలా జ్వరం రావడంతో ఆగస్టు 30న లాగరాయి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించి తగ్గక పోవడంతో ఏలేశ్వరం ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించడం జరిగింది. ప్లేట్లెట్స్ పడిపోవడంతో కాకినాడ ఒక ప్రైవేట్ హాస్పిటల్‌లో జాయిన్ చేయడం జరిగింది. వైద్యం చేయించుకోలేని పరిస్థితి ఏర్పడడంతో కాకినాడజిజిహెచ్‌లో జాయిన్ చేయగా వైద్యం పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. జగత్ జననీకి కుమారుడు సూర్య దీక్షిత్(5) ఉన్నాడు.

# పెన్షనర్ల సమస్యలను తక్షణం పరిష్కరించాలి

– అధ్యక్షుడు తోలేటి సూర్యనారాయణ డిమాండ్

**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** స్థానిక పెన్షనర్ల భవనము నందు రాష్ట్ర ప్రభుత్వ పెన్షన్ సంఘం అధ్యక్షుడు తోలేటి సూర్యనారాయణ అధ్యక్షతన సమావేశం జరిగింది. సదరు సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము ఇటీవల సిపిఎస్ ఉద్యోగులకు ఇచ్చినట్లే పెన్షనర్ల కు, ఉద్యోగులకు డిఏ మరియు బకాయి పడిన అరియర్స్ తక్షణం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హెల్త్ కార్డులు సక్రమంగా అమలు జరగడం లేదని , నగదు రహిత హెల్త్ కార్డు అమలు జరగాలని ,మెడికల్ రియంబర్స్మెంట్ చేసుకోవడం వల్ల కాలయాపన జరుగు తున్నదని ,అందువల్ల చాలామంది పెన్షనర్స్ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు గురవుతున్నారని, తక్షణము దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వము నగదు రహిత చికిత్స అనుమతించేలా చర్యలు చేపట్టాలని కోరిరి. ప్రధాన కార్యదర్శి మంచాల మల్లేశ్వరరావు మాట్లాడుతూ ఇటీవల కాకినాడలో జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింద ని, దానిలో మన సంఘం అధ్యక్షులు తోలేటి సూర్యనారాయణ గార్ని జిల్లా ఉపాధ్యక్షులు గ ఎన్నికో బడినారని, ఈ సమావేశంలో వారికి అభినందనలు తెలియజేస్తు న్నానని తెలిపారు. గౌరవ అధ్యక్షులు చంద్రమౌళి వెంకట శాస్త్రి మాట్లాడుతూ అక్టోబర్ 1న "వృద్ధుల దినోత్సవం" అని ఆ రోజు పేద వృద్ధులకు ఒక దుప్పటి, భోజనము, పండ్లు పంచి పెట్టాలని అందుకు



మీరందరూ సహకరించాలని కోరారు.ఉపాధ్యక్షుడు డి.అమృత రావు సంఘ కార్యక్రమాలను, సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పెన్షనర్లు డి.వి.వి.ఎస్ ప్రసాద్, పదాల వీర వెంకట సత్యనారాయణ, హెచ్.వి.ఆర్.జోషి,గోన చక్ర రావు, ఎం. రామలింగేశ్వర రావు, టి.జె స్వామి, మామిడి చంద్రరావు, సి.హెచ్. సత్యనారాయణ, కంటే ఉదయ భాస్కర్ చౌదరి, బురాన్ సాహెబ్ , వి. రామ్మోహన్ రావు, డేవిడ్ లివింగ్స్టన్, ఎమ్. సత్యనారాయణ మూర్తి ,కర్రి (డ్రిల్ మాస్టర్) లక్ష్మీనారాయణ , మామిడి చంద్ర రావు, సి.హెచ్. జోసెఫ్ , ఎం వెంకటేశ్వరరావు, బోడ సోమరాజు , మత్తుర్తి వీరభద్రరావు , జి పాప రాజు, సలాది వెంకటేశ్వరరావు, కేత్యనారాయణ, దైవ కృప మొదలగువారు పాల్గొన్నారు.

## పోలీసులు ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన

– పర్యవేక్షించిన కమిటీ యువకులు



**రాజవొమ్మంగి, మేజర్న్యూస్ :** మండలంలోని రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్ ఆవరణలో బుధవారం మధ్యాహ్నం భారీఅన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సీఐ గౌరీ శంకర్ నేతృత్వంలో ఎస్సై ఎల్ నరసింహమూర్తి ఆధ్వర్యంలో 2000 మందికి అన్న ప్రసాదాలు అందజేశారు. గణపతి నవరాత్రులను పురస్కరించుకొని స్టేషన్ ఎదురుగా నెల కొలిపిన మహాగణపతికి 9 రోజులపాటు పూజలు నిర్వహించి గత శనివారం నిమజ్జనం చేయడం జరిగింది. గ్రామానికి చెందిన యువకులు, పోలీస్ సిబ్బంది సేవలు అందించారు.

## ఏజెన్సీ ప్రజలారా రహదారి సమస్య పరిష్కారానికై కదలిరండి


– సీపిఎం పిలుపు



**రాజవొమ్మంగి,మేజర్న్యూస్ :** ఏలేశ్వరం నుండి గొంటివానిపాలెం,జె అన్నవరం వరకు రహదారి నిర్మాణ సమస్య పరిష్కారం కొరకు ఏజెన్సీ వాసులు కదలి రావాలని సిపిఎం మండల కార్యదర్శి కొండ్ల సూరిబాబు బుధవారం పిలుపునిచ్చారు. రహదారి సమస్య పరిష్కారం కొరకు రహదారిపై ఈ నెల 12న ఆందోళన, వంటా వార్పు వంటి కార్యక్రమాలు చేపట్టనున్న నేపథ్యంలో ఈ కార్యక్ర మానికి అధిక సంఖ్యలో గిరిజన గ్రామ ల వాసులు తరలి రావాలని మండలంలోని పలు గ్రామాల్లో కొండ్ల సూరిబాబు సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలకు రహదారి సమస్య వివరించి ఆందోళనలో పాల్గొవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లమ్మ, కృష్ణ, రామకృష్ణ, దుర్గాభవాని, సత్తిబాబు, బొజ్జమ్మ, చినతల్లి, పార్వతి, రామలక్ష్మి, వెంకటరమణ, జె శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ కార్డులో మార్పులకు ప్రజల అవస్థలు

– నామమాత్రంగా ఆధార్ కేంద్రం



**అనపర్తి, మేజర్ న్యూస్ :** ప్రతి మనిషికి ఆధార్ కార్డు ఆధారంగా మారింది. ఆధార్ కార్డు లేని వ్యక్తి ఈ సమాజంలో లేనట్టే పరిగణించవలసిన పరిస్థితి వచ్చింది. ప్రభుత్వ పథకాల దగ్గర నుండి అన్నింటికి ఆధార్ కార్డు ప్రామాణికంగా మారింది. అటువంటి విలువతో కూడిన ఆధార్ కార్డులో ఏదైనా మార్పులు చేయాలనుకుంటే మండలంలో ప్రజలు అవస్థలు పడక తప్పడం లేదు. అనపర్తి నియోజకవర్గ కేంద్ర ప్రాంతమైన అనపర్తి గ్రామంలో శాశ్వత ఆధార్ కేంద్రం కనిపించుటలేదు. మీసేవ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రం వెరిఫికేషన్ కారణంగా నిలుపుదల చేశారు. ఇక ఆంధ్ర బ్యాంకులో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రంలో అన్ని సేవలు చేస్తామని బోర్డులు దర్శనం ఇచ్చినప్పటికీ పనులు మాత్రం జరగడం లేదు. వ్యక్తి ఫోటో, ఫోన్ నెంబరు ఈ రెండు సేవలు తప్ప మరి ఏ సేవలు లేవని చెబుతున్నారు. ఎక్కడ చేస్తారు అని అడిగితే మాకు ఎలా తెలుస్తుంది అని గర్వంగా చెప్తున్నారని ప్రజలు చెబుతున్నారు. ఆంధ్ర బ్యాంకులో ఆధార్ కేంద్రం నిర్వాహకులు ప్రజలకు సరైన సమాధానం చెప్పడం లేదని, ఏ సమయానికి ఉంటారో తెలియడం లేదని, ఆధార్ కార్డులో మార్పుల కోసం వెళ్లి నిరాశతో తిరిగి రావాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ప్రజలనుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అనపర్తి నియోజకవర్గ కేంద్ర ప్రాంతమైన అనపర్తి గ్రామంలో అన్ని సేవలతో కూడిన ఆధార్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ప్రజల కోరుతున్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం

- కాకినాడ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి
**50 యూనిట్ల రక్తాన్ని అందించిన ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు**
- రక్తదానం చేయటం ఒక అలవాటుగా మార్చుకోవాలి
- వైడి.రామారావు



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల( స్వయం ప్రతిపత్తి) ఎన్‌ఎస్‌ఎస్,యూత్ రెడ్ క్రాస్ వింగ్ ఆధ్వర్యంలో విద్యార్థులచే రక్తదాన శిబిరం నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్‌డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు తెలియజేశారు. ఈ రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఐఆర్‌సిఎస్ చైర్మన్ వైడి రామారావు రిబ్బన్ కత్తిరించి శిబిరాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు రక్తదానం పైన అవగాహన కల్పించారు. బ్లడ్ బ్యాంక్ వైద్యులు డాక్టర్ దుర్గరాజు చక్కని సహకారం అందించారు. ఈ శిబిరంలో 50 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు రక్తదానం చేసిన విద్యార్థులను అభినందించారు.

రక్తదానం చేయడం వల్ల ఇతరుల ప్రాణాలను కాపాడటంతో పాటు, దాతలకు కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ వై డి రామారావు మాట్లాడుతూ ఒక్కసారి రక్తదానం చేయడం వల్ల ముగ్గురి ప్రాణాలను కాపాడవచ్చని, రక్తదానం చేయడం వల్ల రక్త కణాలు పొందిన వ్యక్తికి ప్రయోజనం చేకూర్చడమే కాకుండా దాత ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని, మానవ రక్తానికి ప్రత్యామ్నాయం లేదని అందువలన రక్తదానం చేయడం ఒక అలవాటుగా మార్చుకోవాలని అన్నారు. రాష్ట్రంలోనే అత్యధిక యూనిట్లు ఆదిత్య కళాశాల నుండి వస్తున్నాయని అన్నారు. ఇందుకు సహకరిస్తున్న యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్‌ఎస్‌ఎస్ విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్, కాకినాడ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇన్చార్జి మూర్తి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు, డి అశ్విని మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మోహన్ రావుకి శుభాకాంక్షలు తెలియజేసిన కమ్మ సంఘం



**గండేపల్లి, మేజన్ న్యూస్ :** సింగరం పాలెం గ్రామం లోని రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల వెంకన్న చౌదరి (మోహన్ రావు)ను ఆయన స్వగృహంలో జగ్గంపేట నియోజకవర్గం కమ్మ సంఘం నాయకులు ఆయనను ఘనంగా సత్కరించి,శుభాకాంక్షలు తెలియజేసి, జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా మోహనరావు మాట్లాడుతూ సోమవారం రాత్రి అమరావతి టిడిపి కార్యాలయం నుండి నాకు రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ గా అవకాశం కల్పించినట్టు ఫోను వచ్చిందని, వెంటనే మా ఆరాధ్య దైవం జ్యోతుల నెహ్రూకి,మా యువ నాయకుడు జ్యోతుల నవీన్ కి ఫోన్ చేసి తెలియజేయడం జరిగింది అన్నారు.వారు శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించారన్నారు. కమ్మ సంఘం ప్రెసిడెంట్ కురుకూరి రాంబాబు, ముంద్రు ఎర్రబాబు,బొల్లం రెడ్డి రామకృష్ణ,సుంకవల్లి రాజు పాలచర్ల నాగేంద్ర చౌదరి, దాసర శ్రీను,దాపర్తి సీతారామయ్య, విప్పెర్ల బాబి, వల్లూరి గంగాధర్, గుణం శ్రీను, కందుల వీరబాబు, కమ్మ సంఘం పెద్దలు మోహన్ రావుకి శుభాకాంక్షలు తెలియజేశారు.


## ఉచిత బస్సు పథకం రద్దు కోరుతూ పాదయాత్ర




**సామర్లకోట, మేజర్ న్యూస్ :** ఉచిత బస్సు పథకాన్ని రద్దు చేయాలంటూ విశాఖపట్టణం నుంచి అమరావతికి చింతకాయల శ్రీనివాసరావు అనే ఆటో కార్మికుడు చేసిన పాదయాత్ర బుధవారం సామర్లకోటకు చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రవేశపెట్టడంతో రాష్ట్రంలో ఆటో కార్మికుల పరిస్థితి దుర్భరంగా మారిందన్నారు. ఆటో కార్మిక కుటుంబాలను ఆదుకునేందుకు ఉచిత బస్సు పథకాన్ని రద్దు చేయాలని శ్రీనివాస్ కోరారు.

## ఆదిత్య డిగ్రీ కళాశాలలో ప్రపంచ "ఆత్మహత్యల నివారణ" దినోత్సవం

- విద్యార్థులు ఆలోచనా సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలి
- డాక్టర్ వానపల్లి కాటన్




**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల(స్వయం ప్రతిపత్తి) ఎన్‌ఎస్‌ఎస్, రోటరాక్ట్ మరియు కాకినాడ ఐడిఏ సంయుక్త ఆధ్వర్యంలో ఆత్మహత్యా నిరోధక దినోత్సవ అవగాహన సదస్సు నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఆత్మహత్యల నిరోదక అవగాహన సదస్సు జరిగింది. మానవ జన్మ ఉత్కృష్టమైనది. సృష్టికర్త బ్రహ్మ చేతిలో అతి అపురూపంగా తీర్చి దిద్దబడి, అమ్మ నాన్నలకు సాక్షిగా ఈ భూమి మీద ఒక రూపాన్ని సంతరించుకున్న జన్మ ఒక ప్రధాన ఉద్దేశ్యంతో, లక్ష్యంతో ఉద్ధరించబడాల్సిన వ్యక్తి ప్రయాణాన్ని సాగించకుండా మార్గ మధ్యంలోనే తనువు చాలిస్తున్నాడు. ఇలా జరగకుండా ఉండాలని జన్మ సార్ధక్యాన్ని గుర్తుజేస్తూ ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఈ సదస్సు ఏర్పాటుచేశారు. ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ భావి భారత పౌరులైన యువత ఎక్కువ మంది చనిపోతున్నారని, విద్యార్థి యువత మానసికంగా దృఢంగా ఉంటూ మన చుట్టూ ఉన్న వాతావరణం లో అలాంటివి జరగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన కాకినాడ ఐడిఏ కార్యదర్శి డా అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ

"ఆత్మహత్యకు వివిధ కారణాలు దోహదపడవచ్చని, అవి దీర్ఘకాలిక వ్యాధులు, ఆర్థిక సమస్యలు, కుటుంబ ఆత్మహత్యల చరిత్ర, ఆదాయ నష్టం, వైవాహిక విభజన, ప్రతికూల జీవిత అనుభవాలు, వైకల్యానికి దారితీసే శారీరక అనారోగ్యం మొదలైనవనీ అదనంగా, మద్యపానం, నిరాశ, పోస్ట్-ట్రామాటిక్ స్ట్రెస్ డిజార్డర్, భావోద్వేగ ఒత్తిడి వంటి అనేక మానసిక ఆరోగ్య సమస్యలు ఆత్మహత్య ప్రమాదాన్ని పెంచుతాయని అన్నారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథి మానసిక వైద్య నిపుణులు డాక్టర్ వానపల్లి కాటన్ కౌమారదశలో సామాజిక మరియు భావోద్వేగ సామర్థ్యాన్ని పెంపొందించడం. ఆత్మహత్య చర్యలకు పాల్పడే ప్రమాదం ఎక్కువగా ఉన్న వ్యక్తులను గుర్తించడం, అంచనా వేయడం, వారిని నిలువరించడం చేయాలని అన్నారు. విద్యార్థులలో ఉండే ఈ విధమైన స్ఫూసత కావాలని పోగొట్టే బాధ్యత ఉపాధ్యాయులు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఐ డి ఏ వైద్యుల బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇంచార్జ్ మూర్తి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులు టీ తేజేశ్వరరావు, డి అశ్విని మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్వేల ఒత్తిడి తొలగించాలని ఎంపిడిఓకు వినతి



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** బుధవారం పెద్దాపురం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ డి.శ్రీలలితకు రాష్ట్ర గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల జెఎసి సంఘం ఇచ్చిన పిలుపు మేరకు మండలంలోని గ్రామ సచివాలయ ఉద్యోగులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులు ఇంటింటికి తిరిగి చేసే సర్వేల నుంచి విముక్తి కలిగించాలని, ఉద్యోగంలో చేరి ఆరు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఏఏఎస్ రూల్స్ ప్రకారం స్పెషల్ ఇంక్రిమెంట్ ఇవ్వాలని, ప్రస్తుతం అమలవుతున్న రికార్డ్ అసిస్టెంట్ క్యాడర్‌ను జూనియర్ అసిస్టెంట్ క్యాడర్‌కు మార్పు చేయాలని, అన్ని విభాగాల వార్కి ప్రమోషనల్ చానల్ ఏర్పాటు చేయాలని, జాబ్‌చార్ట్ ప్రకారం విధులు నిర్వహించుకునే వీలు కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు సంజయ్, వీరబాబు, మణికంఠ, శ్రీకాంత్, రాజు, ప్రవల్లిక, మహాలక్ష్మి, వివిధ శాఖలకు చెందిన సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సమిష్టిగా గిరిజన గ్రామాల అభివృద్ధికి పాటుపడాలి



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** గ్రామాల్లో సమస్యలు పరిష్కరించుకుంటూ అభివృద్ధికి సహకరించాలని రంపచోడవరం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు బంధం శ్రీదేవి సూచించారు. రంపచోడవరం మండలం రంప పంచాయితీలోని కుంజంవీధి గ్రామంలో ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమంలో రంపచోడవరం ఎంపీపీ బంధం శ్రీదేవి, జడ్పీటీసీ పండా వెంకటలక్ష్మి, సర్పంచ్ చెదల దేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ బంధం శ్రీదేవి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా గిరిజన గ్రామాలు, ఆదివాసీలు బాగుపడే అవకాశం వచ్చిందని, అందరూ సమిష్టిగా గిరిజన గ్రామాల్లో ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలు నిర్ణయించుకుంటే, వాటిని సాకారం చేసుకునే అవకాశం వచ్చిందన్నారు. ఇది గిరిజనుల అభివృద్ధి కోసమే ఏర్పాటు చేసిన కార్యక్రమని, దీనిని ఆదివాసీలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసారు. అనంతరం గ్రామమంతా తిరిగి గ్రామ సమస్యలు తెలుసుకొని, వాటి పరిష్కారానికి తమవంతు ప్రయత్నం చేస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

## శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో సంకటహర చతుర్థి



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** ఉప్పలపాడు గ్రామంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో బుధవారం సంకటహర చతుర్థి సందర్భంగా హెూమాలు పూజలు నిర్వహించారు. ఆలయ పురోహితులు భాస్కరరావు, శిష్ట శివ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరానికి చెందిన కనెక్ట్ మొబైల్ ఎండి నాగేంద్ర ప్రసన్న దంపతుల చేతుల మీదుగా ఈ హెూమాలు జరిపించి,స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడుబోయిన శ్రీను, శివరామకృష్ణ,గంగాధరరావు, ప్రకాష్, గ్రామ పెద్దలు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.